www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 19, నవంబర్ 2025

పేజీలు:4



## అర్హులైన కల్లు గీత కార్మికులకు

# గుర్తింపు కార్డుల పంపిణీకి శ్రీకారం

### గీత కార్మికుల సంక్షేమానికి గుర్తింపు కార్డులే కీలకం

### 50 ఏళ్లు పూర్తిచేసిన గీత కార్మికులకు పెన్షన్ కోసం గుర్తింపు కార్డు తప్పనిసరి..

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-నవంబర్ 18:

గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చూడడం ముఖ్యమని తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై శంకర్ అన్నారు. మంగళవారం గంట్లకుంట గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు నిర్వహించిన టాపింగ్ పరీక్ష అనంతరం ఆయన మాట్లాడారు. గీత కార్మికుల అసలు అర్హత నిర్ధారణలో ఈ పరీక్షలు కీలకమని, పరీక్షలు ఉత్తీర్ణులైన వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియ వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. గుర్తింపు కార్డుల ఆధారంగానే గీత కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులవుతారని ఎస్సై శంకర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా 50 ఏళ్లు పూర్తి చేసిన గీత కార్మికులకు ప్రభుత్వం అందించే పెన్షన్ పొందాలంటే ఈ గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గుర్తింపు కార్డులు లేకపోవడంతో చాలా మంది కార్మికులు పథకాల మిగతా 2లో..





## బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి

# ఆర్థిక సాయం పరామర్శ..

- జయరాం తండా సహా పలు గ్రామాల్లో బాధితుల కుటుంబాలకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ధైర్యం
- కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం
- ఝాన్సీ రెడ్డి హామీ

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్):

రాయపర్తి మండలంలో టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, ఆమె జయరాం తండా, సూర్య తండా, పెర్కేడ్, గణేష్ కుంట తండా, మరియు రాయపర్తి టౌన్‌లలోని బాధిత కుటుంబాలను మిగతా 2లో..

## డ్రగ్స్‌పై పోరులో యువతే

# ముందుండాలి

- ఎంపీడీఓ వేణుమాధవ్, ఎస్సై ప్రమోద్ కుమార్

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-నవంబర్ 18:

డ్రగ్స్ లేని సమాజ నిర్మాణంలో యువత ముఖ్య పాత్ర పోషించాలనే అభిప్రాయాన్ని ఎంపీడీఓ వేణుమాధవ్ మరియు ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ వ్యక్తం చేశారు. 'నషా ముక్త్ భారత్' కార్యక్రమం ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం పెద్దవంగర అంబేద్కర్ చౌరస్తా వద్ద యువతతో పాటు, అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో డ్రగ్స్ నిరోధ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం, కొనుగోలు, అమ్మకం, రవాణా వంటి ఏ అక్రమ చర్యలకు లోనుకాకూడదని యువతను పిలుపునిచ్చారు. ఎవరైనా ఇటువంటి చట్టవిరుద్ధ చర్యలు చేస్తున్నట్లు గమనించిన వెంటనే గ్రామస్థులు, విద్యార్థులు సంబంధిత మిగతా 2లో..







## డ్రగ్స్‌పై పోరులో యువతే ముందుండాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ అలవాటు వ్యక్తిని మాత్రమే కాదు కుటుంబాన్ని కూడా దెబ్బతీస్తుందని, అలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.యువత సమాజంలో మార్పుకు మార్గదర్శకులు కావాలనీ, డ్రగ్స్ ప్రమాదాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పిస్తూ నీతిమంతమైన జీవన పద్ధతిని అనుసరించాలని కోరారు. పాఠశాలలు, గ్రామాలు, కాలనీలు అన్ని చోట్ల డ్రగ్స్ వ్యతిరేక చైతన్యం పెరిగేలా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్ఐ లష్కర్, ప్రధానోపాధ్యాయుడు కళాధర్, ఉపాధ్యాయులు, అధికారులు, యువత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.<



## అర్హులైన గీత కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీకి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనాల నుంచి దూరమవుతున్న నేపథ్యంలో, ప్రతి అర్హుడికి కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. గీత కార్మికులు తమ వృత్తి ద్వారా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం అందించే సదుపాయాలు వారికి సహాయపడతాయని పేర్కొంటూ, ఈ కార్యక్రమాలు గ్రామాలన్నిట్లో కొనసాగనున్నట్లు తెలిపారు. గీత కార్మికుల సమస్యలు, అవసరాలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ వేముల శ్రీనివాస్, జీ.శ్రీనివాస్, శశికాంత్, అలాగే గీత కార్మికులు ఎరుకలి సమ్మయ్య గౌడ్, రమేష్, శ్రీనివాస్, రాములు, యాకయ్య, సుమన్, రాంబాబు, పలువురు పాల్గొన్నారు.









# బాధితులకు కుటుంబాలకు ఝాన్సీరెడ్డి ఆర్థిక సాయం, పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా పరామర్శించారు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఒక్కొక్క బాధిత కుటుంబాన్ని కలిసి, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వారికి ధైర్యం చెప్పి, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని సూచించారు. అనంతరం, మానవతా దృక్పథంతో వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్ట సమయాల్లో కాంగ్రెస్ పార్టీ మరియు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ



సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు ఈ సంద్ధర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు తోడుగా నిలబడటమే మా బాధ్యత. బాధిత కుటుంబాలకు అండగా నిలబడి, వారికి ఆర్థికంగా చేయూతనివ్వడం ద్వారా వారికి కొంత ఉపశమనం కలుగుతుందని భావిస్తున్నాను ప్రభుత్వం కూడా బాధితులను ఆదుకోవడానికి తక్షణమే చర్యలు తీసుకుంటుంది అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న భూ అర్జీలు వేగంగా పూర్తిచేయాలి: ఆర్డీఓ గణేష్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు-నవంబర్ 18:

మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల దరఖాస్తులను తొందరగానే పరిష్కరించాలని ఆర్డీఓ గణేష్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించి వివిధ రికార్డులు, ఫైళ్లు పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మహేందర్ మరియు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా మండలంలో సాదా బైనామా దరఖాస్తులు 2,451, అలాగే రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించబడిన 1,040 అర్జీలు పెండింగ్‌లో ఉన్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుల పరిశీలనలో ఆలస్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తిరస్కరణ అవసరమైతే కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆర్డీఓ సూచించారు. అలాగే భూ భారతి కింద వచ్చే అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ, నిరంతర పర్యవేక్షణతో వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కార్యాలయాలను పలుమార్లు చుట్టే పరిస్థితి రాకుండా పారదర్శకంగా, సమయపాలనతో వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆరి లష్కర్, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





# అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

### జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి

### అసోద భాస్కర్

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 18.



నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేసే వరకు పేదల పోరాటానికి అండగా జాతీయ మాల మహానాడు ఉంటుందని మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ అన్నారు.. మంగళవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం 5వ రోజు దీక్షలకు సంఘీభావంగా మాల మహానాడు జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం హాజరయ్యి సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ మాల మహానాడు కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు చిట్టి మల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ లు మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలో 7 నెలలుగాల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దశలవారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలను అధికారులు గానీ కాంగ్రెస్ పార్టీ గాని పట్టించు కోకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గత నాలుగు సంవత్సరాలుగా పంచకుండా జాప్యం చేయడమేంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని గ్రామాలలో పిల్ల పంపిణీ అయిపోయిందని పట్టణ ప్రాంతంలో మాత్రం ఆపడం చాలా దుర్మార్గమని వారు ఈ సందర్భంగా అన్నారు. తొర్రూరు లో ఉన్న 250 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ప్రభుత్వం ఎమ్మెల్యే స్పందించి వెంటనే పంపిణీ చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అయినా మాల మహానాడు సంఘం సపోర్టు పూర్తిస్థాయిలో ఉంటుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా జరిగే ప్రతి కార్యక్రమానికి మా భాగస్వామ్యం ఉంటుందని వారు పేదలకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచకుంటే అన్ని పక్షాలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు దోనుక దుర్గయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సిపిఎం పార్టీ సభ్యులు దొమ్మటి సోమయ్య, కొమ్మనబోయిన పుష్ప, మాలమహానాడు నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి ఎనమాల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గౌడిశాల నవీన్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఎనమాల అంజయ్య, గంపల ప్రవీణ్, కుమార్, వెంకటేశ్వర్లు, నూనె ప్రవీణ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు వరలక్ష్మి, శ్రీలత, రాధా, వసంత, మంజుల, భవాని, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు దస్తరి భాగ్య, గాజుల లక్ష్మి, గౌసియా, యాకమ్మ, భారతమ్మ, ఈశ్వరమ్మ, మాలి వెంకన్న, గుజ రవి, నారాయణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పరంగా సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం పట్ల బీసీ జేపీసీ ఆగ్రహం



### అఖిలపక్షన్నీ ఢిల్లీకి తీసుకెళ్లాలి:-

### జాజుల లింగం గౌడ్

నవంబర్18(ఫోకస్ న్యూస్)

పార్టీ పరంగా సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం పట్ల బీసీ జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. డిసెంబరు ఒకటో తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ బీసీ రిజర్వేషన్లపై పోరాడాలనీ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాజుల మాట్లాడుతూ క్యాబినెట్ నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని పార్టీ పరంగా కాకుండా చట్ట పరంగానే 42శాతం బిసి రిజర్వేషన్లను కల్పించే విధంగా వచ్చే ఈ పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి. అఖిలపక్షాన్ని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకుపోవాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రిజర్వేషన్ల గురించి ప్రైవేట్ బిల్లు పెట్టాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మహేష్ కుమ్మరి కుంట్ల సుధాకర్ దోనేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



### ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎన్.శంకర్

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 18

యువత మత్తు పదార్థాలకు గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తొర్రూరు ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎన్.శంకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణలు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ఫ్లకార్డులు ప్రదర్శించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్యత్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100,1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, ఎక్సైజ్ శాఖ పోలీసులు శ్రీనివాస్ కుమార్, జి.శ్రీనివాస్, శశివర్ధన్, మదర్ ఖాన్,అధ్యాపకులు సువర్ణ,అన్నపూర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, శివరామకృష్ణ,అనిత,రాజేష్,నాగరాజు,కమల్ దీప్,రామబ్రహ్మాచారి,అలీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# టీబీ రోగులకు పోషణ్ కిట్ల పంపిణీ





తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 18

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు రూ.7800 విలువగల ప్రోటీన్ ఫుడ్ కిట్లను అందజేశారు. అనంతరం రోజా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నందనాదేవి మాట్లాడుతూ ప్రతిరోజు సమయానికి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, రోజుకు ఒక గుడ్డు గ్లాస్ పాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద,రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్,జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప, డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి,లయన్ వజినపల్లి శైలజ,ట్రెజరర్ లయన్ వేముల మంజుల,లయన్ ఉమా రెడ్డి, లయన్ డాక్టర్ మిరాజ్, డాక్టర్ మానస, డాక్టర్ కుసుమ, సిహెచ్ఓ విద్యాసాగర్,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.